

మేమంటే ఎంతో అభిమానం, ఆదరణ చూపించి
నిరంతరం మా హృదయాంతరాలలో నిల్చిపోయిన
మా ఇలవేల్పు మా అవ్వ

# మాగుంట కృష్ణమ్మగారి

## తృతీయ వర్ధంతి

**23-8-85 తేది శుక్రవారం**

నెల్లూరులో జరుగును.
ఆమె పవిత్రాత్మకు భగవంతుడు
శాంతిని చేకూర్చమని ప్రార్థిస్తూ-

మాగుంట సుబ్బరామరెడ్డి మరియు సోదరులు
సిద్ధవరపు మధుసూదన్ రెడ్డి

# •• ఉత్తరక్రియలు



మా తండ్రి

## వేలమూరు వెంకటస్వామిగారు

(అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్)

అకస్మాత్తుగా 8-8-85 తేది పరమపదించినారు.
వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ
వారి ఉత్తరక్రియలు

**22-8-85 తేది గురువారం**

నెల్లూరు, విజయగోపాలపురంలో జరుగును.

### అరుణకుమార్

| | | | | | |
|---|---|---|---|---|---|
| భార్య | : | హేమలత | తండ్రి | : | మునస్వామినాయుడు |
| కుమార్తెలు | : | కుసుమ, హేమమాలిని | సోదరులు | : | కేశవులునాయుడు, |
| బావలు | : | వెంకటప్పనాయుడు, మోహన్‌బాబు | సోదరి | : | లత |
| పినతండ్రులు | : | నరసింహులునాయుడు, వెంకటచలపతి | | | రామకృష్ణప్రసాద్ |

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A.P.)

## పినాకిని తీరం

### "క్విట్ ఇండియా"కు నెల్లూరు స్పందన ఇంతేనా?

పునాదులు కదిలించి, అసాధ్యమను కన్న బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఇండియాలో కుప్పకూలద్రోయగలిగింది క్విట్ ఇండియా తీర్మానం! కర్తవ్యపరాయణంగా దేశమంతటా చెలరేగిన విప్లవజ్వాలం. ఆ పోరాటంలో ఎన్ని వేలమంది అమరులు గా మిగిలారో, ఎన్ని లక్షల మంది జైళ్ళ పాలయ్యారో, ఎందరెందరో ఎన్ని విధాలుగా త్యాగాలు చేశారో తలచుకుంటేనే ఒళ్ళు పులకిస్తుంది.

43 ఏళ్ళనాటి క్విట్ ఇండియా ఉద్యమం వంవత్సరం మొన్న 8 తేది జరిగింది; మహరాష్ట్రలోని నంబంధించి ఒక్క హైదరాబాదులో తప్ప మరెక్కడా పెద్దగా జరిగినట్లులేదు. నెల్లూరులో అసలే లేదనుకోండి. నాలుగు దశాబ్దాల క్రితంనాటి సంఘటన. డా॥ పూనే తెలియని ఈ తరంవారు తెలుసుకునే అవకాశం లేకపోవటం పాపమే. కనీసం ఆకాశవాణి అన్నా జ్ఞాపకం చేసింది; ఆ మహా వీరులకు హృదయపూర్వకంగా నివాళులర్పించుకునే అవకాశం కల్పించింది.

దేశాన్నే ఒక అగ్నిగుండం చేసిన క్విట్ ఇండియా పోరాటం ప్రభావం అసలు నెల్లూరుమీద అంతగా పడలేదా? ఆ పోరాటానికి నెల్లూరు అంతగా స్పందించలేదా? మా జిల్లాకు సంబంధించి శ్రీ బెజవాడ (బత్తిన?) రామకృష్ణారెడ్డి నాయకత్వాన జరిగిన నెల్లూరు పోలీస్ స్టేషన్ దగ్ధంగా వినబడటం తప్ప, చెప్పుకోదగినవి మరేవీ సంఘటనలుగాని, కార్యక్రమాలుగాని లేవా? జరిగినా, నమ్మకాలు, ప్రదర్శనలతో పాటు నియమితంగా క్విట్ ఇండియా రోజులు గడచిపోయాయా? గడచిపోయినట్లే తెలుస్తుంది.

అనాటి వార్తలు తెలుసుకోడానికి "జమీన్‌రైతు" ఆధారంగా లేదు. క్విట్ ఇండియా ఉద్యమం వార్తలమీద ప్రభుత్వం విధించిన నిర్బంధాలవల్లను; దాదాపుగా 24-8-42 నుండి 20-11-42 వరకు, అంటే మూడు నెలలపాటు పత్రిక ప్రచురణను ఆపివేసినందువల్లను 'జమీన్‌రైతు'లో ఆ వార్తలే దొరకలేదు. 14-8-42 సంచికలో మాత్రం ఈ వార్తలివ్వబడ్డాయి-

ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు 9 తేది గంటసమయంలో అరెస్టు గావింపబడి, అదేరాత్రి వేలూరు జైలుకు పంపబడ్డారు. పన్నెపల్లి హనుమంతరావు 13 తేది రాత్రి 2-30 కు, ముత్తరాజు గోపాల రావు 14 తేది ఉదయం 8 గంటలకు నెల్లూరులో అరెస్టు గావింపబడి లారీలో గూడూరుకు పంపబడ్డారు; అంటే అక్కడనుండి వేలూరుకు తరలించబడి వుంటారు. బొంబాయి సమావేశానికి పోయిన ఎ. ఐ. సి. సి. సభ్యులు బెజవాడ గోపాలరెడ్డి, వంగల్లు కోదండరామ రెడ్డిగారలు 10 తేది రాత్రి నెల్లూరు చేరారని, వెన్నెలకంటి రాఘవయ్యగారు మాత్రం అనాటికి (14 తేది) రాలేదని, వీరినెవ్వరిని అంతవరకు అరెస్టు చెయ్యలేదని ఆ సంచికలో వార్త ఇవ్వబడింది, కాని రాఘవయ్యగారు మాత్రం మార్గమధ్యంలోనే అరెస్టు గావింపబడినట్లు తర్వాత తెలిసింది,

ఇక సమ్మెలు హర్తాళ్ళు ఊరేగింపులకు సంబంధించి ఆ సంచికలో ఇవ్వబడిన వార్తలివి-

"10 తేది ఉదయాన్నే హర్తాళ్ జరిగింది. కొన్ని మహమ్మదీయ అంగళ్ళు తప్ప తక్కినవన్నీ మూశారు; కొద్దిమందితప్ప కాలేజీ, హైస్కూళ్ళకు విద్యార్థులు పోలేదు. 11 తేది కాలేజీ విద్యార్థులు పోయినారు; హైస్కూలు విద్యార్థులు సమ్మెచేశారు. 12 తేదినుండి హైస్కూలు, కాలేజీ విద్యార్థులు సమ్మె చేశారు. ఇది నాలుగురోజుల వరుసగా జరుగుతుండట కొద్దిమంది మహమ్మదీయ విద్యార్థులు తప్ప పాఠశాలలుమాత్రం పోతున్నారు! ఈ క్రింది 12 తేది లెక్కలు బట్టి తెలియగలదు-

| | విద్యార్థుల సంఖ్య | స్కూలుకు పోయినవారు |
|---|---|---|
| కాలేజీ | 480 | 60 |
| వి.ఆర్. హైస్కూలు | 1200 | 51 |
| మిషన్ హైస్కూలు (సి.ఎ.ఎం.) | 657 | 274 |

ఇదీ పోరాటంలో విద్యార్థులపాత్రకు సంబంధించిన వార్త. ఇక ఇతర సంఘటనలకు సంబంధించి ఆ సంచికలోనే ఇవ్వబడిన విశేషాలు-

"13 తేది కొందరు పిల్లకాయలు ట్రంకురోడ్డు, తిప్పరాజువీధి మున్నగు చోట్ల వీధి ఎలక్ట్రిక్ లైట్ల బల్బులు పగులగొట్టేశారు. కొన్ని స్కావెంజర్ తొట్లు బండ్లను కాల్వలో తోశారు. ట్రంకు రోడ్డులో బండ్లకు అడ్డముగా రాళ్ళు బండలు తోశారు. రైల్వే లైనుమీద కొన్నిరాళ్ళు పెడితే అవి అప్పుడే తీసివేశారు. సౌత్‌స్టేషను ఉత్తరంగా సిగ్నల్ తీగనొకదానిని తెంపారు. ఇది

—కొనవ 11 వ పేజీలో

### బాపూ కోవూరులో అనాథా?

బాపూ.... యిది నేటి మా భారతం,
మహాత్మా! కాదు మీనాటి భారతం,
నీకి.... నీకిక్కడ దిక్కెవ్వరు?
విజాయితీ - నీ విలువెంత?

పోరుపోంన ఏడ్వాలనిపించింది
కోవూరు నడిబొడ్డులో - మీస్థితి చూశాక
బాపూ - నీవు అనాథవా?
ఇక్కడ మీకు దిక్కేలేం?

స్వాతంత్ర్య సమర యోధుల్లారా!
కోవూరు పుర ప్రముఖుల్లారా!
ఇది జాతికి అవమానం.
దేశానికి వినాశకరం.

వస్తోంది స్వాతంత్ర్య దినం,
తిరిగి ప్రతిష్ఠించండి బాపూజీని!

—ఆదిశేషయ్య




Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 35

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

16-8-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలమైంది!

రాష్ట్ర శాసనసభా సమావేశాలు నిశ్శబ్దంగా, నిరాటంకంగా జరిగిపోతున్నాయి. చాలాకాలం తర్వాత సభ సమావేశం కావడం, మధ్యలో రాష్ట్రానికి కలిగిన రకరకాల సంఘటనలు ఎన్నో జరగడంతో, ఈ సమావేశాలు గరంగరంగా వుంటాయని పరిశీలకులు ఊహించారు. కాని అటువంటి ప్రతికూల పరిస్థితులేవీ ప్రభుత్వానికి ఎదురుకాకుండా సాఫీగా జరిగిపోతున్నాయి.

ఇది సహజంగానే అధికారపక్షానికి సంతృప్తి కల్గిస్తున్నది. ప్రజలలో చిన్న మొన్నటివరకు కాంగ్రెస్‌పట్ల వున్న విద్వేషభావం ప్రస్తా; ఎన్ టి ఆర్ వారి విమర్శలను లెక్కలోనికి తీసుకోకుండా చాలవేవేవాం. పైగా కమ్యూనిస్టు బి. జె. పి. వంటి మిత్రపక్షాలు ఎన్ టి ఆర్ కు తలనొప్పి కల్పిస్తుండేవి, ఇప్పుడా పరిస్థితిలేదు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెసుపట్ల ప్రజలలో పూర్వమున్న ఏహ్యభావం తొలగిపోయినట్లుంది. ఇంకొకప్రక్క మిత్రపక్షాలన్నీ శత్రుపక్షాలై కత్తులుమారకానికి సన్నద్ధమైనాయి. ఈ మారిన పరిస్థితులలో ప్రభుత్వం అసెంబ్లీలో చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని భయపడ్డారు.

తీరా సమావేశాలు ప్రారంభమైన తర్వాత చూస్తే కొండంత రాగం తీసి తుమ్మెద పదం పాడినట్లుంది ప్రతిపక్షం రోకటి, మరీ ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ సభ్యులు ప్రభుత్వ వైఫల్యాలను, రాష్ట్రంలోని అస్తవ్యస్త పరిస్థితులను ఎత్తిచూపడంలో విఫలమైనారని పరిశీలకులు భావిస్తున్నారు. కారంచేడు ఉదంతమే తీసుకున్నా, బంద్‌లు నిరసన ప్రదర్శనల ద్వారా బయట ఎంతో రచ్చ చేసిన కాంగ్రెస్ నాయకులు, లోపల అంత పట్టుదల చూపలేకపోయారు. కొద్దిసేపు చర్చ జరిగీ జరగగానే ఆ సమస్య దాటిపోయింది.

ఆర్డినెన్సుల విషయంలోనూ అంతే; అసాధారణ రీతిలో ప్రభుత్వం నాలుగు నెలలలో 18 ఆర్డినెన్సులు జారీచేసినా, ఎన్ టి ఆర్ ఇకముంది ఈ సాంప్రదాయం కొనసాగదని మాటమాత్రం అనగానే ఆ ప్రస్తావనను వదలివేశారు.



అధికారానికే అలవాటు!

గతంలో సిద్ధాంత రాద్ధాంతాలవంటి వ్యర్థ సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి, సభాకార్యకలాపాలను స్తంభింపచేసిన కాంగ్రెసుపార్టీ, ఇలాంటి సమస్యను కూడా సులువుగా వదిలేయడం పరిశీలకులను ఆశ్చర్యపరుస్తోంది.

సంఘటనలను సమస్యలుగా మలచి, ప్రభుత్వం సతమతమయ్యే స్థితి కల్పించగల నాయకులు కాంగ్రెసు పార్టీలో లేకపోవడంవల్లనే, తెలుగుదేశానికి వరప్రసాదమైందని అంటున్నారు.

దీనికి తోడు వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డి వంటి ప్రతిపక్షనాయకులు లేని కొరతకూడా అసెంబ్లీలో స్పష్టంగా కనిపిస్తూంది. అజెండాలోని అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి సాధికారికంగా విమర్శించడంద్వారా వారు అటు ప్రభుత్వాన్ని సంకటపరచటంతో పాటు, ఇటు ప్రజలదృష్టినీ ఆకర్షించేవారు. ఇప్పుడటువంటి చర్చలే జరగడంలేదు. రెవిన్యూమండలాలవంటి కీలక బిల్లుకూడా పెద్దచర్చలేకుండానే ఆమోదం పొందింది.

ఇదిట్లా వుంటే, అసెంబ్లీ బయట మాత్రం శ్రీ జలగంవెంగళరావు తెలుగుదేశంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. షాద్‌నగర్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన తె.దే. ప్రభుత్వం ఆరేడు నెల్లలోనే పడిపోతుందని పునః జోస్యం చెప్పారు. ఆయన నమ్మకానికి ప్రాతిపదిక ఏమిటో తెలియదు; ఆయనా చెప్పలేదు.

ఎన్ టి రామారావుమాత్రం తిరిగి ఆగస్టు పరిణామం పునరావృతం కాకుండా ముందుజాగ్రత్తలన్నీ తీసుకుంటున్నారు. రాజకీయ శక్తిగా ఎదిగే సాహసం ఎమ్మెల్యేలెవరికీ కలుగకుండా చేశారు. అసమ్మతివాదులుగా వున్న శాసనసభ్యులను ఏదో ఒక మిషతో హైదరాబాదు వదలకుండా కట్టడి చేస్తున్నారు. అందరిపై పోలీసు నిఘా సాగుతూనే వుంది. ఎమ్మెల్యేలను కలిస్తే వారికి లేనిపోని ఆలోచనలు తలెత్తుతాయి. విద్రోహంగా తలెత్తే దారితప్పుతారని ఎన్ టి ఆర్ భయపడుతున్నారు. డిసెంబర్లో. ఏమైనా ఏ గూఢచారి కన్నేసి వుంటాడోనన్న శంకతో శాసనసభ్యులుకూడా ఎవరితోను కూడా పెదవి విప్పడంలేదు.

—

UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON



ఈ నెల 18 తేదీ నుండి
శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్

స్వచ్ఛమైన బొమ్మ, మాట సాంకేతికంగా
అత్యున్నతమైనది; అందరికి అందుబాటైనది

అప్ట్రాన్ టివి

ని కొని క్రికెట్ మ్యాచ్‌ని మీ ఇంట్లోనేచూచి ఆనందించండి.

నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అధీకృత పంపిణీదారులు

వీడియోవిజన్ ఫోన్ : 5577
గడ్డంవారివీధి, ట్రంక్‌రోడ్, నెల్లూరు-524 001

One more authorised counter for UPTRON
Reddy & Reddy
Trunk Road, Nellore. Phone: 3666

UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRO